## ॥ “ శ్రీమద్భగవద్గీత ” – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 08.03.2021 ॥

**01.** పల్లవి : అందరు సంతోసించేరు యశోదమ్మ వినవమ్మ ।
కందువైన బిడ్డనిఁ కంటివోయమ్మా ॥ ॥ అందరు ॥

**02.** చరణం : వనకేలి సేయఁబోతే వచ్చి మాఁకులెక్కీని ।
యెనసి జలకేలిలో ఈఁదులాడీని ।
మునుపె మాకంటె మంచముపైఁ తానె పండుండీని ।
ఘనుఁడైన ఈ కృష్ణునిఁ కంటివోయమ్మా ॥ ॥ అందరు ॥

**03.** చరణం : అంగడి బేరముగొంటే అమ్మవచ్చీఁ దానె మాకు ।
ముంగిట ఆలఁ పిడితే ముంతవట్టీని ।
సింగారించుకొనఁబోతే చీరగట్టవచ్చీఁ తానె ।
కంగు దేరిన బిడ్డనిఁ కంటివోయమ్మా ॥ ॥ అందరు ॥

**04.** చరణం : కంచము మొదలనుంటేఁ కడియెత్తి పొత్తునను ।
కొంచి కన్ను మూసితేను కూడీఁ కాఁగిట ।
యెంచఁగ శ్రీ వేంకటాద్రినిరవై ఆడేయట్టి ।
కాంచనమువంటి బిడ్డఁ కంటివోయమ్మా ॥ ॥ అందరు ॥

\- - -